ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వరంగల్ రూరల్

20

శనివారం 5, ఆగస్టు 2017



పర్వతగిరిలో అమ్మవారి అలంకరణ

ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకున్న మహిళలు

ఆలయాల్లో సామూహిక వ్రతాలు..

ముత్తయిదువలకు వాయినాలు..

జిల్లా వ్యాప్తంగా కిటకిటలాడిన ఆలయాలు..

లోపలి పేజీల్లో..

చెరవులు



హద్దులు నిర్ణయించని ధర్మారం మారెటి కుంట

సెంటర్‌స్ప్రెడ్‌లో..

- అన్యాక్రాంతమవుతున్న భూములు
- అమలుకాని నిబంధనలు
- హద్దులు, దిమ్మెల ఏర్పాటులో నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు
- చెరువులు, కుంటల వద్ద కానరాని బోర్డులు
- ఆందోళనలో అన్నదాతలు

జిల్లా వ్యాప్తంగా పలు చెరువులు అన్యాక్రాంతమవుతున్నాయి. వీటి సంరక్షణలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. మిషన్ కాక తీయ పథకం కింద చెరువులను అభివృద్ధి చేస్తున్నా.. వాటికి సరిహ ద్దులు మాత్రం ఏర్పాటు చేయడం లేదు. కనీసం పనులు జరుగు తున్న చోట సమాచార బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు సైతం హద్దులను గుర్తించలేకపోతున్నారు. ఒక్కో చెరువుకు ఒక్కోరైతు కమిటీని ఏర్పాటు చేయాలన్న నిబంధన ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. ఎఫ్‌టీఎల్ దిమ్మెల ఏర్పాటు లేక శిఖం భూములు కనుమరుగవుతున్నాయని రైతులు గగ్గోలుపెడుతున్నారు.

-పరకాల రూరల్

హద్దులు నిర్ణయించని నాగారంలోని గుడి కుంట

2 జిల్లాలు ఖాయం

వరంగల్, హన్మకొండ ఏర్పాటు..


త్వరలో ప్రకటించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్

రూరల్ జిల్లా కలెక్టరేట్ వివాదంతో తప్పని మార్పులు

మళ్లీ మండలాల పునర్విభజన



హన్మకొండ జిల్లా ఊహా మ్యాప్



వరంగల్ జిల్లా ఊహా మ్యాప్

20

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి..

ప్రజలు స్వచ్ఛందంగా ముందుకురావాలి..

జిల్లాలో 1.10కోట్ల మొక్కలను నాటడమే టార్గెట్

మహిళా సంఘాలు, విద్యార్థులు మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

శాయంపేట, ఆత్మకూరు మండలం హరితహారంలో పాల్గొన్న కలెక్టర్



2

శాయంపేట మండలం పత్తిపాకలో జేసీతో కలిసి మొక్కను నాటుతున్న కల్టెకర్

మొక్కలను సంరక్షించాలి

• కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



ఆత్మకూరు : మొక్కలను నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యతను అందరు తీసుకో వాలని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. పెద్దాపురంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల స్థలంలో శుక్రవారం మూడోవిడత హరితహారంలో భాగంగా రెండువేల మొక్కలను నాటారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ కాలుష్య నివారణ కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కోట్లాది మొక్కలను నాటుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలను నాటుకొని ఉద్యోగులు, విద్యార్థులు వాటిని సం రక్షించుకునే బాధ్యతను తీసుకోవాలన్నారు. నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిత, మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, పీడీ శేఖర్‌రెడ్డి, ఆర్డీవో మహేందర్ జీ, ఎంపీపీ గోపు మల్లికార్జున్, జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి, ఎంపీడీవో నర్మద, తహసీల్దార్ డీఎస్ వెంకన్న, సర్పంచ్ రాయరాకుల యాద మ్మ, ఎంపీటీసీ కమలాపురం రమేష్, డాక్టర్ రేష్మ, ఎంఈవో సారయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొడెపాక సుధాకర్, పీఏసీఎస్ నల్ల సుధాకర్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు రవీందర్, మల్లాజి, మల్లోజుల కుమారస్వామి పాల్గొన్నారు.

'ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలను నాటాలి'

శాయంపేట : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్క లను నాటాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ పిలుపునిచ్చారు. పత్తిపాకలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వ ర్యంలో గౌడ కులస్తుల కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో, దేవుని చెరువుకట్టపై శుక్రవారం జేసీ హరిత, ఆర్డీవో మహేందర్ జీతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1.10కోట్ల మొక్కలను నాటడానికి టార్గెట్ ఉన్నట్లు తెలిపారు. ఇప్ప టికే 55లక్షల మొక్కలను నాటడం జరిగిందని, చిన్న, సన్నకారు రైతులకు 50లక్షల టేకు మొక్కలను పంపిణీ చేశామన్నారు. అయితే రైతులకు టేకుతోపాటు పండ్ల మొక్కలను కూడా అందజేయాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల కోసం పండ్ల మొక్కలను నాటిం చడం జరిగిందన్నారు. పోలీసుశాఖ తరుపున 11లక్షల మొక్కలను నాటేందుకు చర్యలు తీసు కున్నారని, అటవీశాఖ ఆధ్వర్యంలో హరితవ నం కోసం 10లక్షల మొక్కలను నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. పాకాలలో 5లక్షలు, దుగ్గొండి, నెక్కొండ, ఖానా పూర్ మండలాల్లో 10లక్షల మొక్కలను నాటు తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ వెంకటబాస్కర్, ఎంపీడీవో రమాదేవి, ఎంఈవో యాదవరెడ్డి, ఎక్సైజ్ సీఐ జగన్నా థరావు, ఎస్సైలు రమేష్, రఘు, ఏపీవో వినయ్, జడ్పీటీసీ రమాదేవి, ఎంపీటీసీ రవి, సర్పంచ్‌లు వల్పదాసి చంద్రమౌళి, పెద్దిరెడ్డి స్వర్ణలత రాజిరెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూంలు బాగున్నాయి

◆ ఖమ్మంలో నిర్మాణాలను పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి


డబుల్‌బెడ్‌రూంలను మేయర్ పాపారావు, మార్కెట్ చైర్మన్‌తో కలిసి పరిశీలిస్తున్న పెద్ది

నర్సంపేట : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం భవన నిర్మా ణాలు ఖమ్మం జిల్లాలో బాగున్నాయని రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేటలోని దామెర చెరువు వద్ద 20ఎకరాల్లో డబుల్ బెడ్‌రూ ం నిర్మాణాలను చేపట్టనున్న తరుణంలో ఖమ్మం జిల్లాలో నిర్మాణమవుతున్న డబుల్ బెడ్‌రూంల భవన నిర్మాణాలను శుక్రవారం నర్సంపేట ఆర్డీవో రవి, నగర పంచాయతీ కమిషనర్ మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు నాయిని నర్సయ్య, బండి ప్రవీణ్, మండల శ్రీనివాస్, గంటి కిషన్, మండల శ్రీనివాస్, బాణాల ఇందిరారాంబాబు తదితరులతో కలిసి పరిశీలించడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సూర్యాపేట, ఖమ్మం జిల్లాలలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూంల భవన నిర్మాణాలు ఎంతో బాగున్నాయన్నారు.

ఈ సందర్భంగా ఖమ్మం మేయర్ పాప లాల్, అక్కడి మార్కెట్ చైర్మన్ కృష్ణ, ఖమ్మం టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మురళితో పెద్ది మాట్లాడుతూ అక్కడ నిర్మాణం అవుతున్న డబుల్ బెడ్‌రూంల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నిర్మిస్తున్న తరహ లోనే నర్సంపేటలో డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మా ణానికి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో డబుల్ బెడ్‌రూంల నక్షాను తయారు చేసి అధికారులకు నివేది కను పంపనున్నట్లు తెలిపారు. టెండర్లు ప్రక టించిన అనంతరం కన్సల్టెన్సీ రూపొందించిన నక్షా ఆధారంగా డబుల్ బెడ్‌రూంల నిర్మా ణాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల : ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. స్థానిక పభుత్వ సివిల్ ఆస్పత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశాన్ని శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో విధుల నుంచి తొలగించిన కాంట్రాక్టు సిబ్బందిని తిరిగి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి పైఅంతస్తులో4500ఎస్ఎఫ్టీలో భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. దవాఖాన ఆవరణంలో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణంకు ప్రతిపాదనలు పంపించా లని అన్నారు. ఈనెల 15న అల్ట్రాసౌండ్, వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, ఎంపీపీ నేతాని సులోచన, తహసీల్దార్ హరికృష్ణ, గ్రంథాలయాల చైర్మన్ బొచ్చు వినయ్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సంజీవయ్య పాల్గొన్నారు.

కేయూలో పార్టుటైం అధ్యాపకుల నిరసన ర్యాలీ

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్) : కేయూలో పార్టుటైం అధ్యాప కుల సమస్యలు పరిష్కరించాలని పార్టుటైం టీచర్స్ అసోసియేషన్ (కుప్టా) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేశారు. కేయూ రెండో గేటు నుంచి పరిపాలన భవనం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో పార్టుటైం అధ్యాపకుల సంఘం నేతలు తిరుపతిరాజ్, కిరణ్‌గౌడ్, వినోద, జయప్ర కాశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ బుధవారం మేడారంపై సమీక్ష..

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి: మేడారం సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లపై ప్రతీ బుధవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎ.మురళి తెలిపారు. సింగరేణి క్లబ్ హౌస్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్కసార లమ్మ జాతర 2018 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జర గనుందని, దీని దృష్ట్యా జాతరకు సకల ఏర్పాట్ల కోసం ఎప్పటికప్పుడు సమీక్షలు, అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ బుధవారం సంబంధిత శాఖ అధికారులతో కలెక్టరే ట్‌లో సమీక్ష నిర్వహించి పనులను సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. అలాగే మేడారంలో కూడా కొన్ని బుధవారాలు క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డి.అమయ్‌కుమార్, ములుగు సబ్‌కలెక్టర్ గౌతమ్‌కుమార్, డీఆర్వో పి.మోహన్‌లాల్, ఆర్డీవో వీరబ్ర హ్మచారి, సీపీవో డి.కొంరయ్య, డీఏవో అనురాధ, డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా రవాణాశాఖ అధికారి రవీందర్, డీపీఆర్వో బి.రవికుమార్, జిల్లా షెడ్యూల్డ్ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు, డీటీడీవో ఎర్రయ్య, డీఎస్సీడీవో నంద్యానాయక్, డీబీసీడీవో పుష్పలత, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఊరూరా ఘనంగా వరలక్ష్మి వ్రతం

పరకాల : శ్రావణమాసం శుక్రవారం పుస్కరించుకొని వరలక్ష్మి వ్రతాలతో ఆలయాలు కిక్కిరిశాయి. మహిళలు శ్రీసూక్త మంత్రాలతో, లక్ష్మీసహస్ర నామాలతో, అష్టోత్తర శతనామాలతో లక్ష్మీదేవిని పూజించారు. పట్టణంలోని భవాణీ కుంకుమేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 4గంటల నుంచే భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదా లను అందించారు. మరికొంత మంది వ్యాపారస్తులు ఆలయాల్లో వరలక్ష్మి వ్రతాలను నోముకున్నారు.

శాయంపేటలో..

శాయంపేట : మండల కేంద్రంలోని మత్స్యగిరిస్వామి దేవాలయం, శివ మార్కండేయ దేవాలయాల్లో సాము హిక వరలక్ష్మి వత్రాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. గట్లకానిపర్తి లోని శివాలయంలో పూజారులు గూడా వాసుదేవా మూర్తి ఆధ్వర్యంలో వత్రా లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరిస్వామి ఆలయ పూజారులు


శాయంపేటలోని శివమార్కండేయ ఆలయంలో వరలక్ష్మి వత్రంలో పాల్గొన్న మహిళలు

ఆరుట్ల శ్రీకాంతాచార్యులు, కృష్ణమాచా ర్యులు, శివమార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ బాసని సూర్యప్రకాశ్, చిందం కర్ణాకర్, మార్త రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : కోరికొలిచే వారికి సిరిలు కురిపించే శ్రీవరలక్ష్మి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచ లింగాల శివాలయం, శ్రీషిర్డీ సాయి బాబా మందిరం, నీరుకుళ్లలోని శ్రీవేంక టేశ్వర స్వామి దేవాలయంలో వేద పండితులు మంత్రోచ్ఛరణతో వరలక్ష్మి వ్రతాన్ని మహిళల నిర్వహించారు. శ్రీస రస్వతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ పైడి కల్యాణ్ ఆధ్వర్యంలో 108మంది మహిళల చేత శ్రీవరలక్ష్మి వ్రతాన్ని నిర్వ హించి వారందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దేవాలయాలు కిటకిటలాడాయి.

సంగెంలో..

సంగెం : మండలంలోని ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడుతూ కని పించాయి. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలను నోముకు న్నారు. మండల కేంద్రంలోని శ్రీసంగమే శ్వరాలయంలో ఆలయ పూజారి అప్పే నాగేంద్ర శర్మ ప్రత్యేక పూజలతోపాటు మహిళల చేత వ్రతాలను చేయించారు. గవిచర్ల, రాంచంద్రాపురం, కాట్రపల్లిహ వేలి, తదితర ఆలయాల్లో మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. మండల కేంద్రంలో ఎంపీటీసీ కందకట్ల కళావతి చేత వరలక్ష్మి వ్రతాన్ని నాగార్జు నశర్మ చేయించారు.

ఎల్లూరు రంగంపేటలో..

ఎల్లూరురంగంపేటలోని స్వయంభూ లింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రజలు పూజలు చేశారు. మహిళలు వరలక్ష్మి వ్రతాలను నోముకున్నారు. సర్పంచ్ శాబోతు ఉమ, ఎంపీటీసీ అలి వేలుతోపాటు పలువురు పాల్గొని పూజలు చేశారు.

మొరం తవ్వకాలను నిలిపివేయాలి

- నాగారంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- ప్రసంగాన్ని అడ్డుకున్న మహిళలు

పరకాల రూరల్ : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి చుక్కెదురైంది. నాగారంలోని గుడికుంట చెరువులో మొరం తవ్వకాలను నిలిపివేయాలని.. స్థానిక మహిళలు శుక్రవారం గ్రామంలో గొల్లకురుమలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. గుడికుంట చెరువు నుంచి నాలుగు రోజులుగా నూతనంగా నిర్మాణం చేపడుతున్న హుజురాబాద్-పరకాల రహదారికి అవస రమైన మొరాన్ని భారీ యంత్రాలతో తవ్వుతున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థులు మూడు రోజుల క్రితమే లారీలను అడ్డుకున్నారు. అయినప్పటికీ తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే నాగారంలో సర్పంచ్ పసుల భిక్షపతి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గొర్రెల యూనిట్ల పంపిణీకి ఎమ్మెల్యే హాజరయ్యారు.

ప్రారంభ సమయంలోనే సభలో కూర్చున్న మహిళలు, గ్రామస్థులు గుడికుంట చెరువులో మొరం తవ్వకాలను నిలిపివేయాలని ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. గమనించిన పోలీసులు మహిళలను, గ్రామస్థులను సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. భిక్షపతి తన నిరసనను తెలు పుతున్న క్రమంలో పోలీసులు అతనిని అదుపులోకి తీసుకు న్నారు. దీంతో ఒక్కసారిగా గ్రామస్థులు, మహిళలు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడే ఉన్న టీఆర్ఎస్ నాయకులు జోక్యం చేసుకోవడంతో గ్రామస్థులు, టీఆర్ఎస్ నాయ కులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనిని గమనించిన ఎమ్మెల్యే సభను ముగించి బయలుదేరుతున్న క్రమంలో.. మొరం తవ్వకాలపై ధర్మారెడ్డి నోరువిప్పాలని కాన్వాయ్‌కి అడ్డంగా పడుకునే క్రమంలో పోలీసులు గ్రామస్థులను తీసుకెళ్లారు.


నిరసనకారులను వెళ్లగొడుతున్న పోలీసులు

ఎమ్మెల్యేను అడ్డుకున్న వారిలో పసుల సౌందర్య, చిలుకమ్మ, శని గరం రజిత, బొచ్చు యశోద, నాగుల రమ, పసుల రాజమ్మ, కొమ్ముల రజిత, మంత్రి మహేశ్వరి, రేవతి, క్యాతం శారద, పసుల సంపత్, రాజకొంరయ్య, నాగయ్య, భూమ య్య, తిరుపతి, శంకర్ ఉన్నారు.

ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

రాయపర్తి : మండలంలోని మొరిపిరాల క్రాస్ రోడ్డు వద్ద నూక సంపత్ అనే వ్యాపారి అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి జిల్లా సివిల్ సప్లయీస్ అధికారి పీటర్స్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. నిందితుడు సంతోష్‌పై 6 ఏ కేసు నమోదు చేసి, ఆ బియ్యాన్ని స్థానిక రేషన్ డీలర్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బియ్యాన్ని కొనుగోలు చేసినా, అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయీస్ డీటీ జగన్మోహన్‌రెడ్డి, పరకాల డీటీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాయపర్తి : తాగుడుకు అలవాటు పడి తరుచూ భార్యతో గొడవ పడుతూ మనస్థాపం చెందిన ఓ వ్యక్తి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఎంజీఎంలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందిన సంఘటన మండలంలోని కొలన్‌పెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వంగాల రర్సయ్య(36) తాగుడుకు అలవాటు పడి వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఉండడంతో భార్య రేణ మందలించడంతో మనస్థాపం చెంది గురువారం రాత్రి ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందును తాగాడు. బంధువులు గుర్తించి చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా శుక్రవారం ఉదయం మృతిచెందాడు. అతడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

'రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి'

శాయంపేట: రజక కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలని సాధన సమితి అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి అన్నారు. భద్రాచలం నుంచి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం శాయంపేట మండలానికి చేరుకుంది. చాకలి ఐలమ్మ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రజకులు విద్య, ఉద్యోగ విషయంలో అన్యాయానికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షులు జాలిగపు అశోక్, నాయకులు సాంబయ్య,విజయకుమారస్వామి, పాల్గొన్నారు.


చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

సంగెంలో వికలాంగులకు బస్‌పాస్‌లు జారీ

సంగెం: ప్రభుత్వ ఆదేశం మేరకు వికలాంగులకు సంగెం మండల కేంద్రంలో శుక్రవారం బస్‌పాస్‌లను అందించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 70 మందికి బస్ పాస్‌లను రెన్యూవల్ చేశామని ఐకేపీ ఏపీఎం కిషన్ తెలిపారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండీ గౌస్ వికలాంగులకు బస్‌పాస్‌లందించారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు చిర్ర బాబుతో పాటు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పల్‌రావుపేటలో చోరీ

నెక్కొండ: మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో గురువారం రాత్రి తిప్పని వెంకన్న ఇంట్లో దొంగలు పడ్డారు. ఇంట్లో ఉన్న రూ.80 వేల నగదుతో పాటు, వెండి పట్టీలను దోచుకెళ్లారు. అలాగే ఇంటి యాజమానురాలు మెడలో ఉన్న పుస్తెలతాడును తీస్తుండగా ఆమె నిద్రలేవడంతో పారి పోయారు. సంఘటన స్థలంలో పోలీసులు దర్యాప్తు చేసారు. క్లూస్‌టీం వెలిముద్రలను సేకరించారు. ఎస్సైలు మిథున్, సాయన్న, ఏఎస్సై అన్నారావు పాల్గొన్నారు.


ఇంట్లో వెలిముద్రలను సేకరిస్తున్న క్లూస్‌టీం

ఎడ్లబండిని ఢీకొట్టిన ద్విచక్రవాహనం

ఖానాపురం: ఎడ్లబండిని ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని బుధరావుపేట గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, ఏఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. బుధరావుపేట గ్రామానికి చెందిన ఎస్‌కే జానిమియా, లతిఫ్‌షరీఫ్ ద్విచక్రవాహనంపై ఖానాపురం నుంచి బుధరావుపేట వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఐనపల్లి గ్రామం నుంచి బుధరావుపేట వైపు వెళ్తున్న ఎడ్లబండిని వెనుకవైపు నుంచి ఢీ కొట్టారు. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్త నర్సంపేటకు తరలించారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

నల్లబెల్లి : రాఖీ పండుగ సెలవులకు ఇంటికి వచ్చి, స్నేహితులతో సరదాగా చెరువులోని ఈతకు వెళ్లిన ఓ 12ఏళ్ల బాలుడు ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయిన సంఘటన మండలంలో వెలుగుచూసింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన చిమ్మ శ్రీలత- శ్రీను దంపతుల పెద్ద కుమారుడు హర్షవర్ధన్ (12) ఆరెపల్లెలోని ఓ ప్రైవేటు పాఠశాల్లో 5వతరగతి చదువుతున్నాడు. రాఖీ పండుగ సెలవులకు ఇంటికి వచ్చి శుక్రవారం స్నేహితులతో కలిసి ఆత్మకూర్ మండలం కటాక్షపూర్ చెరువులో ఈతకు వెళ్లి మునిగిపోయాడు. దీంతో సహచరులు కేకలు వేయడంతో గ్రామస్థులు వచ్చి బాలుడి మృతదేహన్ని నీటిలో నుంచి వెలికితీశారు. కాగా పండుగ సెలవులకు వచ్చి హర్షవర్ధన్ మృతిచెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరౌతున్నారు.

'జీవనోపాధిని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం'

సంగెం: మండలంలోని గవిచర్ల గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తాటి, ఈత మొక్కలను వర్ధన్నపేట సీఐ కరుణశ్రీ, ఎస్సై జయశ్రీ నాటారు హరితహారంలో భాగంగా గ్రామంలోని తీగల చెరువు కట్టపై తాటి,ఈత మొక్కలను నాటిన అనంతరం సీఐ కరుణశ్రీ మాట్లాడుతూ కల్లు గీత వృత్తిదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తాటి,ఈత మొక్కలను నాటి వారికి జీవనోపాధిని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కార్యక్రమంలో ఎంపీడీవో భద్రునాయక్, తహసీల్దార్ సత్యనారాయణ, సర్పంచ్ పత్తిపాక రమేశ్, పలువురు కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విడనాడాలి'

నర్సంపేట టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని, లేని ఎడల రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు, కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలను చేస్తున్న కమ్యూనిస్టు పార్టీలపై ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి మాట్లాడడం సరైంది కాదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీను నెరవేర్చలేదని ఆరోపించారు. సమావేశంలో సంజీవ, శ్రీధర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

● వాడ వాడనా అక్కా చెల్లల్ల పూజలు ● సందడిగా స్థానిక ఆలయాలు

నర్సంపేట : శ్రావణమాసం రెండవ శుక్రవారం రోజున నర్సంపేట పట్టణంలోని పలు దేవాలయాలతో పాటు వాసవీ కల్యాణ మండపం ఆవరణలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు సామూహిక వ్రత పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, శింగిరికొండ రజిని, మాధవశంకర్, దొడ్డ రమేష్, దొడ్డ రవీందర్, చకిలంకృష్ణమూర్తి, వేమిశెట్టి శ్రీనివాస్, గర్నెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. స్థానిక వెంకటేశ్వరస్వామిదేవాలయంలో అర్చకులు ముడుంబై మాధవచార్యుల వేదమంత్రోచ్ఛరణల మధ్య వరలక్ష్మి వ్రత పూజలను ఘనంగా నిర్వహించారు.



నర్సంపేట వాసవీ కల్యాణ మండపంలో పూజలు చేస్తున్న మహిళలు



బుధరావుపేట వెంకటేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఖానాపురంలో...

ఖానాపురం: మండలంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతాలను ఘనంగా నిర్వహించారు. పలుగ్రామాల్లో ఇండ్ల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతాలను ఆచరించారు. బుధరావుపేట వెంకటేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం దేవాలయాలలో వరలక్ష్మీ వ్రతాల ప్రత్యేక పూజలను మహిళలు చేశారు. దీంతో దేవాలయాలలో సందడి కనిపించింది.



చెన్నారావుపేట సిద్ధేశ్వరాలయంలో వరలక్ష్మీ పూజలు చేస్తున్న మహిళలు

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని సిద్ధేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతంను మహిళలు చేపట్టారు. ఆలయ అర్చకులు బిక్షమయ్యశాస్త్రీ, సాయి శాస్త్రీలు వరలక్ష్మీ వ్రత విశిష్టితను తెలుపుతూ పలు అభిషేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి, సృజనారెడ్డి, కవిత, అనిత, కోమల, రమ్య, రాధిక పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ: స్థానిక శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయలో శుక్రవారం నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు బీ.వీ.ఎన్ శాస్త్రీ ఆధ్వర్యంలో వేధమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ గన్ను కృష్ణ, మహిళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, ఆలయ కమిటీ డైరెక్టర్లు కక్కెర్ల నాగయ్య, ఈదునూరి సైదాయాకయ్య పాల్గొన్నారు.

హాస్టళ్లను తెరిపించాలని ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర



సైకిల్ యాత్ర చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చెన్నారావుపేట: మండలంలో మూసి వేసిన హాస్టల్‌ను వెంటనే తెరింపించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పరపల్లి గ్రామం నుంచి సైకిల్ యాత్రను చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పరికి మధుకర్ మాట్లాడుతూ గ్రామంలో హాస్టల్‌ను మూసి వేయటంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో కల్లేపు నితిన్‌గౌడ్ అనిల్, రాకేష్,శ్రావన్, ప్రవీణ్, హేమాంత్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.అలాగే విద్యార్థులు లేరని హాస్టల్‌ను మూసివేయటం సరియైనది కాదని ఏఐఎఫ్‌డీఎస్ నాయకులు జన్ను రమేష్ అన్నారు.

నర్సంపేటలో...

నర్సంపేట టౌన్ : చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లిలో మూసివేసిన ఎస్సీ హాస్టల్‌ను తెరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సైకిల్ యాత్ర చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో రవికి అందజేశారు. కార్యక్రమంలో రెడ్డబోయిన అనిల్, నితిన్, రాకేష్, శ్రావణ్, ప్రణీత, రాజ్‌కుమార్, అరుణ్, వినయ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అప్పల్‌రావుపేటలో శ్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

నెక్కొండ: గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి జరిగినట్లని ఈ దిశగా తమ ప్రభుత్వం పయనిస్తుందని ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో మిషన్ భగీరథ నిధులు రూ.16 లక్షల వ్యవయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్, రూ.10.5 లక్షలతో నిర్మించనున్న శ్మశాన వాటిక పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె రజితసురేష్, వీరస్వామి, వాగ్యానాయక్, శ్రీకాంత్, సారయ్య, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

'రైతులు భూములను నమోదు చేసుకోవాలి'

నల్లబెల్లి: పట్టా, కాస్తులో ఉన్న భూములను రికార్డులలో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రాజేంద్రనాథ్ రైతులకు సూచించారు. శక్రవారం మండలంలోని లెంకాలపల్లిలో సర్పంచ్ గన్నెబోయిన చేరాలుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ కాస్తులో ఉండి, రికార్డులలో నమోదు కాని భూముల వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుల ఆధారంగా సర్వే చేసి రికార్డులో నమోదు చేస్తామన్నారు. అనంతరం సాదాబైనామాలో దరఖాస్తులు చేసుకున్న భూములకు సంబంధించిన 1బీ, 13బీ, కంప్యూటర్ పహణీలను ఆయన రైతులకు అందచేశారు. ఈసభలో ఉపసర్పంచ్ కోమాండ్ల సుధాకర్, వీఆర్‌వోలు అశోక్, సదయ్య, జన్ను రవి, యాదండ్ల వీరయ్య, జన్ను సుజాత, ఆకుల సాంబారావు తదితరులు పాల్గొన్నారు.

రేవూరి పరామర్శ

నెక్కొండ: మండలంలోని దీక్షకుంట గ్రామంలో అనారోగ్యంతో నాగపురి కోమలి(85) శుక్రవారం మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, సర్పంచ్ పులి ప్రసాద్, పులి నవీన్‌లు పరామర్శించారు.

కొన సాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

చెన్నారావుపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్షలు శుక్రవారం 4వ రోజు కొనసాగాయి. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి శ్రీనువాస్, సూరిపల్లి సర్పంచ్ కోమ్మాలు, కవిత, సదానందం, సునిల్ పాల్గొన్నారు.

'చిప్ తయారీపై అవగాహన పెంచుకోవాలి'



సదస్సులో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

నర్సంపేట : ఎలక్ట్రానిక్ పరికరంలో వినియోగించే చిప్ తయారీపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని బిట్స్ చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్నెపల్లి శివారులో బిట్స్ కళాశాలలో ఈసీఈ విభాగంలో బేసిక్స్ ఆఫ్ వీఎల్ఎస్ఐ, ఇట్స్ అప్లికేషన్స్‌పై రెండ్రోజుల పాటు జరగనున్న అవగాహన సదస్సులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా టెక్నో క్రాఫ్ట్ కంపెనీ డిజైన్ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ వృత్తి విద్యారంగంలో ఉన్నత స్థానాల్లో విద్యార్థులు ఎదగాలంటే వీఎల్ఎస్సై ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిహరన్, ఏవో సురేష్, మేనేజయర్ యాదగిరి ఈసీఈ విభాగాధిపతి ఆసియా సుల్తానా, కోఆర్డినేటర్ మౌనిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలసిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ: నెక్కొండ మండలానికి పూర్తి స్థాయి తహసిల్దార్‌ను నియమించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌ను కలసి వినతి పత్రాన్ని అందించినట్లు డీసీసీ కార్యదర్శి సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్, సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డిలు తెలిపారు. నర్సంపేట డివిజన్‌లోనే పెద్ద మండలమైన నెక్కొండకు పూర్తి స్థాయి అధికారిని నియమించాలని వారు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలతో అనర్థాలు : పోలీస్ జాగృతి

నల్లబెల్లి: మండలంలోని నందిగామ-రేలకుంట జంట గ్రామాలలో పోలీస్ జాగృతి కళా బృందం గురువారం రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించింది. ఈసందర్భంగా ఆత్మహత్యలు, గుడుంబాతో కుటుంబాలకు జరిగే అనర్థాలు, మూఢనమ్మకాలు, అక్షరాస్యత తదితర అంశాలపై కళాబృందం ప్రదర్శనలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రాజమౌళి, హెచ్‌సీ యాకయ్య, పీసీలు సాధన్, విజయ్, రమేష్, జాగృతి కళాకారులు ఏఎస్సై నాగమణి, విలియం, రత్నాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య మండల సమాఖ్య అధ్యక్షురాలుగా లత



ఖానాపురం: చైతన్య మండల సమాఖ్య అధ్యక్షురాలుగా మండల కేంద్రానికి చెందిన కందలోజు లత ఎన్నికైనట్లు ఏపీఎం సుధాకర్ శుక్రవారం తెలిపారు. ఐకేపీ ఏరియా కోఆర్డినేటర్ అంజనీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శిగా రంగాపురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి మమత, కోశాధికారిగా అశోక్‌నగర్ గ్రామానికి చెందిన కోల కల్యాణి, ఉపాధ్యక్షురాలిగా అశోక్‌నగర్ గ్రామానికి చెందిన గుగులోతు భారతి, సహాయ కార్యదర్శిగా బుధరావుపేట గ్రామానికి చెందిన నీరుకొండ పద్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీసీలు ఎండీ నూరిన్నీసాబేగం, కరుణ, వీవో సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి'

వర్ధన్నపేట : ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి సాధిస్తాయని బాల వికాస సంస్థ మేనేజర్ లత పేర్కొన్నారు. శుక్రవారం ల్యాబర్తిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కుల, మత, వర్గ విబేధాలకు వ్యతిరేకంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇంటింటా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భద్రాది, తక్కళ్లపల్లి నర్సింగరావు, చిన్నాల ధనుంజయ్, రావుల నాగయ్య, ఎల్లంకి శ్రీను, సోము, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా కొనసాగుతున్న 'హరితహారం'

రాయపర్తి : మానవ మనుగడకు విరివిగా మొక్కలు నాటి పెంచాలని డీసీసీబీ డైరెక్టర్ బిల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో పీఏసీఎస్ ఆవరణలో మూడవ విడత హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో సోమిరెడ్డి, డైరెక్టర్లు నారాయణ, మునావత్ రవి, యాదవరెడ్డి, నర్సింహరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా శుక్రవారం మండలంలోని బందనపెల్లి గ్రామంలోని చెరువు గట్టుపై ఎక్సైజ్ ఎస్సై భాస్కర్‌రెడ్డి ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండగాని ఉమా, ఎంపీటీసీ రజిత రవి, ఎక్సైజ్ సిబ్బంది రాజమౌళి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.



రాయపర్తిలో మొక్కలు నాటుతున్న డీసీసీబీ డైరెక్టర్ సుధీర్‌రెడ్డి

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట : మొక్కలు నాటడంతో బాధ్యత తీరిపోదని వాటిని పరిరక్షించినపుడే హరిత హారం లక్ష్యం నెరవేరుతుందని వర్ధన్నపేట సీఐ ఆదినారాయణ, ఎస్సై ఉపేందర్‌లు అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని దమ్మన్నపేటలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని కోరారు.

నర్సంపేటలో...

నర్సంపేట : హరితహారం పథకం కింద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని నర్సంపేట టౌన్ సీఐ కొత్త దేవేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో శుక్రవారం ర్యాలీని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎస్సై రాజువర్మ, సర్పంచ్ సున్నం కొమ్మాలు, ఎంపీటీసీ కట్ల సుధాకర్, టీఎస్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మనోజ్, వినయ్, శివ, రాకేష్, గణేష్, నవీన్, అఖిల్ పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి: మండలంలోని ముద్దునూర్‌లో సొసైటీ చైర్మన్ రేవూరి సురేందర్‌రెడ్డి పంట భూమిలో శుక్రవారం నాలుగు వేల జామాయిల్ మొక్కలను సీఐ బొనాల కిషన్, ఎంపీడీవో భాస్కర్, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగర శ్రీనివాస్, ఎంపీటీసీ బొల్లపల్లి రాములు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎస్సై జగదీష్ టేకు మొక్కలను పంపిణీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో డీసీపీ ఇస్మాయిల్, సీఐ వెంకటేశ్వర్‌రావులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరయ్య, మహేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ విజేందర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బాల్గురి నరేందర్‌రెడ్డి, వీరాస్వామి పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ: మండలంలోని మడిపల్లిలో శుక్రవారం నెక్కొండ ఎస్సై మిథున్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు బాలాజీనాయక్, ఎస్సై సాయన్న, కానిస్టేబులు మధు, బిల్లర్ శ్రీనివాస్, సీతారామరాజు, సుదర్శన్, బాలాజీ, లింగ్యానాయక్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుర్రి సతీష్ మాదిగ



వర్ధన్నపేటలో రాస్తారోకో చేస్తున్న ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు

వర్ధన్నపేట: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుర్రి సతీష్‌మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్గీకరణ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి విధానాన్ని విడనాడాలన్నారు. జూలై ఆగస్టు 11 వరకు వినూత్న ప్రదర్శనలు, మానవహారాలు, దిగ్బంధాలు గ్రామ స్థాయి నుంచి ఢిల్లీస్థాయి వరకు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో మాదిగ, ఉపకులాల విద్యార్థులు, నిరుద్యోగులు విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 9న వేలాది మంది విద్యార్థులతో కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలను ఎప్పటికప్పుడు బలోపేతం చేస్తూ ఎంఎస్ఎఫ్ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముక్కెర ముకేష్ మాదిగ, ఈరెల్లి శ్రీనివాస్, రాజు, చందు, వంశీ, కళ్యాణ్, హరీష్, సౌజన్య, పూర్ణ, శ్యామల, వాణిశ్రీ రజిత పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు...

పర్వతగిరి: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని మండలకేంద్రంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఆసంఘం పట్టణ అధ్యక్షుడు జిల్లా ధర్మయ్య మాట్లాడుతూ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడంలో రాజకీయపార్టీలు నిర్లక్ష్యం వహిస్తుండటం సరికాదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ల రమేష్, బొట్ల కనకరాజు, బొట్ల బాస్కర్, చిన్నపెల్లి శ్రీనివాస్, రాములు, హరిప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌ను సన్మానించిన గౌడ సంఘం

నర్సంపేట : నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్‌ను పట్టణంలోని గౌడ సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. అలాగే నగర పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు కొంకీస జ్ఞాన్‌సాగర్‌గౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సంధ్యస్వామిగౌడ్‌ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి కుమారస్వామి, గిరగాని సాంబయ్య, ఉపాధ్యక్షులు మద్దెల శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులు కోల వెంకటేశ్వర్లు, మోడెం సాంబయ్య, సభ్యులు కుమారస్వామి, సదానందం, లక్ష్మీనారాయణ, రాజుగౌడ్, వేముల కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కొయ్యడి కొంరయ్య, పాల్గొన్నారు.



చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఊరూరా వరలక్ష్మి వ్రత వేడుకలు

పర్వతగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లో వరలక్ష్మి వ్రత వేడుకలను శుక్రవారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురి ఇళ్లల్లో అమ్మవారి విగ్రహాలను అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు వాయినాలు ఇచ్చుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యే క పూజలను నిర్వహించారు. వరలక్ష్మివ్రతాల్లో మండలంలోని ఆయా గ్రామాల మహిళా సర్పంచులు, ఎంపీటీసీలు సభ్యురాళ్లు పాల్గొన్నారు.



చౌటపెల్లిలో వ్రతంలో చేస్తున్న మహిళలు

రాయపర్తిలో...

రాయపర్తి : రాయపర్తి మండలంలో వాడవాడన వరలక్ష్మి వ్రతాలు ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు చేశారు. శ్రావణ మాసంలో వచ్చిన మొదటి శుక్రవారం కావడంతో మండలంలోని సన్నూరు వెంకటేశ్వరస్వామి ఆలయం, పెర్కవేడులో రామాలయం, శివాలయం, కొండాపురంలో చెన్న కేశవస్వామి ఆలయం, కొత్తూరు రామాలయం, రాయపర్తిలో శ్రీ రామాచంద్ర స్వామి ఆలయంలో మహిళలు పెద్దఎత్తున ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు.

'డ్రగ్స్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలి'



నర్సంపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎక్సైజ్ సీఐ శశికుమారి

నర్సంపేట : యువకులు మేధస్సును నిర్వీర్యం చేసే డ్రగ్స్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని నర్సంపేట ఎక్సైజ్ సీఐ శశికుమారి పిలుపునిచ్చారు. నర్సంపేటలో జయముఖి ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు నర్సంపేటలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ సీఐ శశికుమారి మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలై ఎంతో మంది బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్‌పై ప్రజల్లో చైతన్యవంతం తీసుకురావడానికి యువకులు, విద్యార్థులు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, జయముఖి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట: మండలంలోని మగ్దుంపురం జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎక్సైజ్‌శాఖ వారి ఆధ్వర్యంలో నిషేధిత డగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శశి కుమారి, డైరెక్టర్ రంగయ్య, ప్రిన్సిపాల్ లోకనాథరావు, వాసుదేవామూర్తి, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ: నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన డ్రగ్స్ దుష్ఫలితాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ బిక్షపతి, ఎక్సైజ్ ఎస్సైలు సరిత, శంకర్, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ రమణాకర్, అధ్యాపకులు కొమురారెడ్డి, బినేందర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

'చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలి'

ఖానాపురం: చిన్నారులకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలని సర్పంచ్ జెరిపోతుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కొత్తూరు గ్రామంలో వ్యాక్సిన్ వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ సొంటి శారదలక్ష్మణ్, ఉపసర్పంచ్ కసుపాద రాంప్రసాద్, ఏఎన్ఎం రజిని, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సబ్సిడీ ఎత్తివేయడం తగదు : ఎంసీపీఐ(యూ)

నర్సంపేట టౌన్ : వంట గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ ఎత్తివేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు. గ్యాస్‌సబ్సిడీ ఎత్తివేయడంపై ప్రజలకు భారం పడుతుందన్నారు. నేరెళ్ల బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారిపై పైశాచికంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎమ్డీ మాషూక్, మొగిలిచర్ల సందీప్, కర్నె సాంబయ్య, సదానందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన 'జంగా'

రాయపర్తి : మండలంలోని కొలన్‌పెల్లి గ్రామానికి చెందిన వంగాల నర్సయ్య(36) మద్యపాన వ్యసనానికి లోనై వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఉండడంతో భార్య రేణా మందలించడంతో మనస్థాపం చెంది గురువారం రాత్రి ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందును సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. వరంగల్ ఎంజీఎంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. జంగా వెంట డీసీసీబీ డైరెక్టర్ బిల్లాసుధీర్‌రెడ్డి, వెంకన్న, హమ్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అంతర్‌పంటల సాగుతో అదనపు ఆదాయం

వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ రఘురాంరెడ్డి

గీసుగొండ: అంతర్‌పంటల సాగు వల్ల భూమి సారవంతమవడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ రఘురాంరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎలుకుర్తిలో తిప్పారపు రాజు సాగుచేసిన అంతర్‌పంటలో క్షేత్రప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పత్తిలో అంతర్ పంటగా పెసరును సాగుచేయటం వల్ల నత్రజని స్థిరీకరణ జరిగి భూమి సారవంతమవుతుందన్నారు. ప్రస్తుతం పత్తిలో కొన్ని చోట్ల గులాభిపురుగు ఆశించిందని దీని నివారణకు లింగాకార్షణ బుట్టలను ఎకరానికి 8 నుంచి 10 వరకు అమర్చాలన్నారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉషారాణి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా అందులో 6 లక్షల ఎకరాల్లో పత్తిని సాగుచేస్తున్నారన్నారు. రసాయన ఎరువులు వాడటం వల్ల భూసార తుల్యత దెబ్బ తింటుందన్నారు. ఆత్మ పీడీ శివప్రసాద్, శాస్త్రవేత్తలు సుదర్శనం, ఉమ్మారెడ్డి, జగన్మోహన్‌రావు, వీరన్న, రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ భీమగాని సౌజన్య, వైస్ ఎంపీపీ కామని భాస్కర్, ఏవో శ్రీనివాస్, ఏఈవోలు స్రవంతి, అహ్మద్, బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు



పత్తిలో పెసరపంట అంతర్‌సాగును పరిశీలిస్తున్న రఘురాంరెడ్డి, ఉషారాణి శాస్త్రవేత్తల బృందం

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

నల్లబెల్లి: మండలంలోని రుద్రగూడెం జాతీయ రహదారి (365) మూలమలుపు వద్ద శుక్రవారం సాయంత్రం ద్వీచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టిన సంఘటనలో తోలెం సమ్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు మండలం పొలిగుండం గ్రామానికి చెందిన సమ్మయ్య ద్వీచక్రవాహనంపై నర్సంపేట వైపు వస్తుండగా ఈ సంఘటన జరిగింది. పోలీసులు అక్కడికి చేరుకుని సమ్మయ్యను చికిత్స కోసం నర్సంపేటలోని ఆస్పత్రికి తరలించారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు



శాయంపేటలో రాఖీ వేడకల్లో పాల్గొన్న బీజేవైఎం నాయకులు

శాయంపేట: మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు తాటికొండ రవికిరణ్ మాట్లాడుతూ సోదరీ సోదరుల ఆప్యాయతకు ప్రతీక్ష రక్షాబంధన్ అన్నారు. చైనా వస్తువుల వినియోగాన్ని బహిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాయరాకుల మొగిలి, ఎరుకొండ శంకర్, అమర్‌నాథ్, మోహన్, నవోదయ పాఠశాల కరస్పాండెంట్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

● **నర్సంపేట**
రాంరాజ్: శమంతకమణి
జయశ్రీ : దువ్వాడ జగన్నాథవ్
అరవింద : నిన్నుకోరి

● **పరకాల**
జయ డీలక్స్: ఫిదా
కాకతీయ: గౌతమ్‌నందా
నటరాజ్ : దండుపాళ్యం-2

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నగరంలో వృద్ధుడి దారుణ హత్య

అల్లుడే హతమార్చాడంటున్న కుటుంబసభ్యులు

కన్నీరుమున్నీరైన భార్యాబిడ్డలు

హన్మకొండ మాదిరెడ్డికుంట ఏరియాలో ఘటన

నిందితుల కోసం పోలీసుల వేట

వరంగల్ అర్బన్ క్రైం : హన్మకొండ రెడ్డి కాలనీ సమీపంలోని మాదిరెడ్డికుంటలో శుక్రవారం మధ్యాహ్నం సుద్దపెల్లి సాంబయ్య(63) అనే విశ్రాంత ఎంజీఎం ఉద్యోగి దారుణ హత్యకు గురయ్యాడు. నిందితులు కత్తితో మెడను కోసి అత్యంతకిరాతకంగా అంతమొందించారు. హన్మకొండ పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... హన్మకొండ యాదవ నగర్‌కు చెందిన సాంబయ్యకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు కృష్ణ ప్రసాద్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాగా, కుమార్తెలు శోభ, జ్యోతి ఎంజీఎం ఆస్పత్రిలో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్నారు. సాంబయ్య ఎంజీఎంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసి నాలుగు సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందాడు.

అతని చిన్నకుమార్తె జ్యోతిని 8 ఏళ్ల క్రితం పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బెల్లి మహేందర్ అనే వ్యక్తికిచ్చి వివాహం జరిపించాడు. కొద్దిరోజుల పాటు వారు బాగానే ఉన్నారు. అయితే సాంబయ్య ఇద్దరు బిడ్డలకు తాను ఉంటున్న ప్రాంతంలోనే చెరో ఇల్లు కట్టించి ఇచ్చాడు. కానీ, అల్లుడు మహేందర్‌కు ఇక్కడ ఉండడం ఇష్టం లేకపోవడంతో పలుమార్లు పోలీస్‌స్టేషన్లు, పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. అయినా అతని తీరులో మార్పు రాలేదు.

కొద్ది రోజుల క్రితం పెద్దమనుషుల తీర్మానం మేరకు మహేందర్ హన్మకొండలోనే ఉండాలని నిర్ణయించారు. ఓ పత్రికలో మహేందర్‌ను ఏజెంటుగా డిపాజిట్ కట్టి పెట్టించాడు. ఆయనకు ఇక్కడ ఉండి పనిచేయడం ఇష్టం లేకపోవడంతో ఆరేళ్లుగా గొడవలు జరుగుతున్నట్టు వారు చెప్పారు. అల్లుడితో తలెత్తిన తగాదా తన ప్రాణాల మీదకు వస్తుందని సాంబయ్య ఎన్నడూ ఊహించలేదు.

అయితే చిన్నకుమార్తె జ్యోతి కొడుకుతో తల్లి దండ్రుల వద్దనే ఉంటుంది. ఈక్రమంలో సాంబయ్య శుక్రవారం మధ్యాహ్నం మాదిరెడ్డికుంట వద్ద గల ఓ ప్రైవేటు స్కూల్‌లో చదువుతున్న మనవడు దీక్షిత్‌కు టిఫిన్ ఇచ్చి తిరిగి ఇంటికి వస్తున్నాడు. స్కూల్ సమీపంలో కాచుకుని ఉన్న కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వస్తున్న సాంబయ్య కళ్లలో కారం చల్లగా అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో వారు కత్తితో మెడపై పొడిచి సాంబయ్యను దారుణంగా హత్య చేశారు. కొద్దిక్షణాల్లోనే నిందితుడు పారిపోయినట్టు తెలిపారు.

ఈవిషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు.హన్మకొండ ఏసీపీ మురళీధర్, సీఐ సంపత్‌రావు వెంటనే డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించారు. కాగా, సాంబయ్యను హత్య చేసింది అల్లుడు మహేందర్, అతని స్నేహితులని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నటికైనా నాన్నను చంపేస్తానని, డబ్బుల కోసం తరచూ వేధించేవాడని కుమార్తె జ్యోతి కన్నీరు పెట్టింది. సాంబయ్య కుటుంబం నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన సమీపంలో ఓ ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరా పుటేజీలను సేకరించి నిందితున్ని గుర్తించే పనిలో పడ్డారు. సాంబయ్య హత్యకు ఒక రోజు ముందుగానే మహేందర్ తన స్నేహితులతో పాలకుర్తిలో మాట్లాడినట్టు విశ్వసనీయ సమాచారం. భార్య జ్యోతి జీతం, తనకు వచ్చే డబ్బులు, ఏటీఎం కార్డు ఇవ్వడం లేదని మామను హతమారుస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని మాట్లాడినట్టు సమాచారం.



ఘటనా స్థలిలో సాంబయ్య మృతదేహం వద్ద డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్ నిపుణులు

నిందితులు ఉపయోగించిన గ్లౌజులు లభ్యం

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్ : సాంబయ్యను హత్య చేసిన నిందితులు ఘటనా స్థలానికి కొద్దిదూరంలో బావిలో గ్లౌజులు పడేసి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. హత్య చేసిన నిందితులు తెలివిగా తప్పించుకునేందుకు ఈ ప్రయత్నం చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ హత్యలో పాల్గొన్నది ఒక్కరా? లేక ఇద్దరా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. స్వయంగా ఎస్బీ(స్పెషల్ బ్రాంచి) పోలీసు అధికారులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకునే కోణంలో కూపీ లాగుతున్నారు. ఇంకా హత్య జరిగిన ప్రదేశానికి కొంత దూరంలో ఒకరి ఇంటి ముందు అమర్చిన సీసీ కెమెరాల్లో నిందితుల ఆనవాళ్లు కనిపెట్టినట్టు తెలిసింది. సీసీపుటేజీలను సేకరించి నిపుణులతో పరిశీలిస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. హత్య చేసిన తర్వాత కత్తిని అక్కడే వదిలివేయడంతో ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం అక్కడి ఆనవాళ్లను సేకరించారు. పోలీసు జాగిలాలు హత్య ప్రదేశం నుంచి రెడ్డికాలనీ వైపునకు వెళ్లడంతో పోలీసులు అటువైపు దృష్టి సారించారు. ఈ హత్యపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు వాడిన కత్తి



బావిలో ఉన్న గ్లౌజులు



రైల్వేస్టేషన్‌లో తినుబండరాల స్టాల్‌ను తనిఖీ చేస్తున్న ఏసీఎం కమలాకర్‌రెడ్డి

రైల్వేస్టేషన్‌లో స్టాల్స్‌ను తనిఖీ చేసిన ఏసీఎం

గిర్మాజిపేట(వరంగల్) : వరంగల్ రైల్వే స్టేషన్‌లో తినుబండారాల స్టాల్స్‌ను సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ సహాయ కమర్షియల్ మేనేజర్(టికెట్ చెకింగ్) కమలాకర్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఆయన మూడు ప్లాట్‌ఫారాలపై ఉన్న తినుబండారాల స్టాల్స్‌తో పాటు మొదటి ప్లాట్‌ఫారంపై ఉన్న ఆహార పదార్థాల క్యాంటిన్ తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు, టిఫిన్లు, తినుబండారాల నాణ్యత, విక్రయ ధరలను పరిశీలించారు. ప్రయాణికులకు నాణ్యమైన ఆహారపదార్థాలు, తినుబండారాలను రైల్వేశాఖ నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని స్టాల్స్, క్యాంటిన్ నిర్వాహకులకు ఏసీఎం సూచించారు. అనంతరం టికెట్ తనిఖీ బృందంతో కలిసి కొద్దిసేపు స్టేషన్‌లో టికెట్ తనిఖీలు చేశారు. ఆ తరువాత ముఖ్య టికెట్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో స్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, ముఖ్య కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజ్‌గోపాల్, ముఖ్య కమర్షియల్ సూపర్‌వైజర్‌రాంనాయక్, ముఖ్య టికెట్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు విధుల్లో చేరనున్న నలుగురు డీసీసీబీ అధికారులు

హన్మకొండ టౌన్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జరిగిన అక్రమాలపై చేపట్టిన విచారణలో నలుగురు అధికారులపై గత నెలలో సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు(డీజీఎం పి.శ్రీనివాస్, ఏజీఎంలు స్రవంతి, మధు, హన్మకొండ బ్రాంచ్ నుంచి డీసీసీబీకి బదిలీ అయిన మేనేజర్ విజేందర్‌రెడ్డి) హైకోర్టును ఆశ్రయించారు. వీరి సస్పెన్షన్‌ను సస్పెండ్ చేస్తూ కోర్టు నలుగురు అధికారులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుతో వీరు తిరిగి విధుల్లో చేరేందుకు మార్గం సుగుమమైంది. కోర్టు తీర్పు ఉత్తర్వులు వెల్లడైనందున నలుగురు అధికారులు శనివారం విధుల్లో చేరే అవకాశం ఉంది.

నేడు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

హన్మకొండ టౌన్ : జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు హన్మకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జరుగనున్నాయి. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు జరిగే సమావేశాల్లో 1నుంచి 7వ స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాల్లో పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి సభ్యులు చర్చించనున్నారు. ఈ సమావేశాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఐదు జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొననున్నారు.

ఆసక్తి చూపని జడ్పీటీసీలు..

జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు హాజరయ్యేందుకు జడ్పీటీసీలు ఆసక్తి చూపడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను నేరుగా మంజూరు చేస్తుండటంతో జడ్పీటీసీలకు నిధుల కొరత ఏర్పడింది. దీంతో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేని దుస్థితి నెలకొంది. పైసా పనిచేయలేని జడ్పీటీసీలు గ్రామాల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. స్థానిక సమావేశాలకు సైతం దూరంగా ఉంటున్న జడ్పీటీసీలు జడ్పీ సమావేశాలకు హాజరవుతున్నప్పటికి నామమాత్రపు చర్చలకు పరిమితమవుతుండటం విశేషం.

ఎమ్మెల్యేలు, ఎంపీలూ గైర్హాజరు..

స్థాయీ సంఘసమావేశాల్లో సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఏ రోజు కూడా హాజరైన దాఖలాలు లేవు. స్థానికంగా ఉంటున్నప్పటికి స్థాయీ సంఘ సమావేశాలకు హాజరయ్యేందుకు ఆసక్తి చూపడం లేదు. మినీ అసెంబ్లీగా పిలువబడే ఈ సమావేశాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకుని జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమోదం తీసుకోవడం జరుగుతుంది. ప్రతీ ప్రభుత్వ శాఖ నుంచి అమలయ్యే పథకాలను ఈ సమావేశాల్లో చర్చించడం జరుగుతుంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన జడ్పీ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎంపీలు గైర్హాజరవుతుండటం విమర్శలకు తావిచ్చినట్లు అవుతుంది.

ప్రతీ ఒక్కరు భద్రతా సూచనలు పాటించాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు

రెవెన్యూ కాలనీ(హన్మకొండ) : విద్యుత్ ప్రమాదాల నివారణకోసం ప్రతీ ఒక్కరు భద్రతా సూచనలు పాటించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం పంపుసెట్లను వాడుతున్నప్పుడు మోటార్లను, పైపులను, ఫుట్‌వాల్స్‌ను ఏమరపాటులో తాకవద్దన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, మరమ్మతు చేయడం, ఏబీ స్విచ్‌లను ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమని తెలిపారు. మోటారు పంపుసెట్లను సొంతంగా మరమ్మతు చేయవద్దన్నారు. స్టార్టర్లను పొడి ప్రదేశంలో మోటారుకు దగ్గరగా అమర్చుకోవాలని సూచించారు. మోటార్లపై రక్షణ కవచంతో పాటు వర్షం, తేమ తగలని చోట ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ నిమిత్తం, గృహాల్లో అతుకులు లేని సర్వీస్ వైర్‌ను ఉపయోగించాలని అన్నారు. దండెం, వైర్లను విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతంలో కలపరాదని చెప్పారు. వర్షాలు కురిసినప్పుడు తడి సిన విద్యుత్ స్తంభాలు, తడిసిన ఉపకరణాలను తాకవద్దని తెలిపారు. ఎవరికైనా పొరపాటున విద్యుత్ షాక్ సంభవిస్తే రక్షించాలనే ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తులను ముట్టుకోరాదని సూచించారు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని వస్తువులను వాడాలన్నారు. సెల్‌ఫోన్‌ను చార్జింగ్ చేస్తూ మాట్లాడవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లైన్‌మన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఏఈల ఫోన్ నెంబర్లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 4250028, 1912కు ఫోన్ ద్వారా అందించాలని సీఎండీ గోపాల్‌రావు తెలిపారు.

కాంగ్రెస్ నేతలు పిశాచులే

టీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత లేదు

ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆగ్రోస్ చైర్మన్ లింగంపెల్లి కిషన్‌రావు

హన్మకొండ టౌన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు కాంగ్రెస్ నేతలు ముమ్మాటికి పిశాచులేనని ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు అన్నారు. హన్మకొండలోని టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్‌పై కేసీఆర్ ధ్వజమెత్తడం సమంజసమేనని అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జీవన్‌రెడ్డి, అరుణ విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్ నేతలకు టీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. త్యాగాలకు ప్రతిరూపమైన కేసీఆర్ ఏ రోజు పదవుల కోసం పాకులాడలేదని కిషన్‌రావు స్పష్టం చేశారు. నేరెళ్ల సంఘటనను రాద్ధాంతం చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. నేరెళ్ల విషయమై ఆరోపణలు చేస్తున్న రేవంత్‌రెడ్డికి టీడీపీ హయాంలోని చుండూరు, కారంచేడు ఘటనలు గుర్తుకు లేదా? అని ప్రశ్నించారు.

టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు టి.రవీందర్‌రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం ఈ నెల 10న 'చలో శ్రీరాంసాగర్' పేరిట ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మహబూబాబాద్, డోర్నకల్,వర్ధన్నపేట, నర్సంపేట, ములుగు, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల నుంచి రైతులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా నియోజకవర్గాలకు 500 బస్సులను సమకూర్చనున్నట్లు తెలిపారు. ఈ సభ విజయవంతానికి గాను హన్మకొండలోని నందన గార్డెన్స్‌లో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఈటల రాజేందర్, మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని ఆయన వివరించారు.

ఈ సమావేశంలో నాయకులు జన్ను జఖార్య, మరుపల్లి రవి, చింతం సదానందం, సేవెల్ల సంపత్, రహీమున్నీస, రేఖానాయక్ తదితరులు పాల్గొన్నారు.

7న శ్రీకాళేశ్వర ఆలయం మూసివేత

మహదేవపూర్(జయశంకర్ జిల్లా) : చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని మండలంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆలయంతో పాటు ఉప ఆలయాలను సోమవారం మూసివేయనున్నట్లు ఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మూసివేసి మంగళవారంఉదయం 4గంటలకు ఆలయం తెరవనున్నట్లు ఆయన వెల్లడించారు.

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

గణపురం(జయశంకర్ జిల్లా): గణపురం మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ) మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంటులో శుక్రవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. బాయిలర్ ట్యూబులు పగిలిపోవడంతో అధికారులు ప్లాంటును నిలిపివేశారు. గత నెల 25న, ఈనెల 1వ తేదీన బాయిలర్ ట్యూబుల సమస్యతో ప్లాంటు నిలిచిపోయింది. ప్లాంటులో పది రోజుల్లోనే మూడోసారి బాయిలర్ ట్యూబుల సమస్య ఏర్పడడంతో విద్యుత్‌ను నిలిపివేశారు. కాగా, ప్లాంటులోని బాయిలర్ ట్యూబులకు అధికారులు శనివారం ఉదయం మరమ్మతులు చేసి రాత్రికి విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు.

కేటీపీపీలో కార్మికుడి ఆత్మహత్యాయత్నం

గణపురం(జయశంకర్ జిల్లా): గణపురం మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ)లో ఉమాశంకర్ అనే కార్మికుడు శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మల్లారెడ్డి అనే సబ్ కాంట్రాక్టర్ వద్ద ఉమాశంకర్ కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ప్రభుత్వం రెండు రోజుల క్రితం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తున్నట్టు ప్రకటించగా జాబితాలో తన పేరు లేకపోవడంతో కాంట్రాక్టర్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. ఎంతో కాలంగా ప్లాంటును నమ్ముకొని బతుకుతున్న తమకు అన్యాయం చేశారంటూ ఉమాశంకర్ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా సహచర కార్మికులు వెంటనే అడ్డుకున్నారు.

ఐటీఐ పరీక్షలకు 121 మంది గైర్హాజరు

కాకతీయ కాలనీ(హన్మకొండ): నగరంలోని హన్మకొండ, వరంగల్ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటీఐ) కేంద్రాల్లో జరుగుతున్న వార్షిక పరీక్షల రెండో రోజైన శుక్రవారం 121 మంది గైర్హాజరయ్యారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో సెమిస్టర్ విధానంతో పరీక్షలు నిర్వహిస్తుండగా ఉదయం రెండో సంవత్సరం విద్యార్థులు, మధ్యాహ్నం మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 1,205 మందికి 1,084 మంది పరీక్షలకు హాజరయ్యారు.



వరంగల్ కాశిబుగ్గలో ధర్నా నిర్వహిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

● ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దయాకర్ ● కాశిబుగ్గలో ఎంఎస్ఎఫ్ నేతల ధర్నా

వరంగల్ టౌన్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ కాశిబుగ్గ జంక్షన్‌లో శుక్రవారం ఎంఎస్ఎఫ్ వరంగల్ అర్బన్ జిల్లా కో-ఇంచార్జి మంద భాస్కర్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం మౌనం పాటించడం తగదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానితో మాట్లాడి ఈపార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేలా చేసి ఆమోదింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 9న కలెక్టరేట్ దిగ్బంధం, 11న విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, మధు, దివ్య, శ్రావణి, సంధ్య, కళ్యాణి, కవిత, అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ వర్సిటీపై పార్లమెంటులో ఎంపీ ప్రస్తావన

ములుగు (జయశంకర్ జిల్లా) : ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు కేటాయించబడిన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం అంశాన్ని మహబూబాబాద్ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ పార్లమెంటులో శుక్రవారం ప్రస్తావించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఏర్పాటు బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో సీతారాంనాయక్ తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలపై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి అన్ని రకాలుగా సహకరిస్తున్నప్పటికీ గుర్తింపు లభించడం లేదని అన్నారు. హార్టికల్చర్, ట్రైబల్ యూనివర్సిటీలతో పాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. తక్షణమే వాటిపై నిర్ణయం తీసుకోవాలని ఎంపీ సీతారాంనాయక్ కోరారు. కాగా, మూడు రోజుల క్రితం గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం ములుగు శివారులో కేటాయించనున్న ప్రభుత్వ భూములను స్థానిక సబ్ కలెక్టర్ వీపీ.గౌతమ్ పరిశీలించిన నేపథ్యంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుండగా పార్లమెంటులో ఎంపీ ఇదే విషయమై చర్చించడం విశేషం.

హత్య కేసులో ఆరుగురి అరెస్టు

తుపాకి, మూడు సెల్‌ఫోన్లు, లెటర్ ప్యాడ్స్, నగదు స్వాధీనం

కక్షతోనే యాకయ్య హత్య

పరారీలో ఐదుగురు నిందితులు

సమావేశంలో ఎస్పీ కోటిరెడ్డి వెల్లడి



తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో హత్య కేసులో నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్పీ కోటిరెడ్డి

తొర్రూరు (మహబూబాబాద్ జిల్లా) : దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన కొంపెల్లి యాకయ్య(32) అనే వ్యక్తిని తుపాకితో కాల్చి చంపిన కేసులో శుక్రవారం ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. జిల్లా పరిధిలోని బయ్యారం మండలం సమీపంలో సంచరిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు తొర్రూరులోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపుతూ హత్యకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు.

దంతాలపల్లికి చెందిన తండా ఉపేంద్ర, కుమ్మరికుంట్లకు చెందిన కొంపెల్లి యాకయ్య మధ్య గ్రామాల్లో పంచాయతీల తీర్మానాల్లో ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఈ క్రమంలో యాకయ్యపై కక్ష పెంచుకున్న ఉపేంద్ర అతన్ని హతమార్చాలనినిర్ణయించుకుంది. దీంతో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బత్తుల ప్రదీప్‌కు విషయం తెలపడంతో స్నేహితులైన ఖమ్మం జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడు రావుల శ్రీను అలియాస్ జగదీష్, మునిసిపాలిటీ కార్మికుడు పసుల లింగయ్య, నేలకొండపల్లికి చెందిన బర్ల జయమ్మ, సూర్యాపేట జిల్లా మద్దిరాలకు చెందిన కుంచం లింగయ్య, ఆటో డ్రైవర్ శామకూరి నారాయణ దంతాలపల్లిలోని ఉపేంద్ర ఇంటి వద్ద గత జూన్ 26న పథకం రూపొందించుకున్నారు. ప్రతీ రోజు యాకయ్య గ్రామంలోని చిన్నబోయిన ధనమ్మ ఇంటికి మద్యం తాగడానికి వస్తుండగా అక్కడే హతమార్చాలని నిర్ణయించుకున్నారు. అదే రోజు రావుల శ్రీను అలియాస్ జగదీశ్, పసుల లింగయ్య మద్యం కొట్టు వద్దకు చేరుకోగా కాపలాగా నారాయణ వ్యవహరించారు. మద్యం మత్తులో ఉన్న యాకయ్యను తుపాకితో హతమార్చి ఆటోలో పరారయ్యారు. దంతాలపల్లి ద్వారా మరిపెడకు చేరుకొని ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, బెస్తంవారిపేట, హైదరాబాద్‌కు అడ్డాలను మారుస్తూ తప్పించుకు తిరిగినట్లు తెలిపారు.

ఈ క్రమంలో జిల్లా పరిధిలోని బయ్యారం మండలం సమీపంలో ప్రధాన నిందితురాలు తండా ఉపేంద్ర, పసుల లింగయ్య, బర్ల జయమ్మ, ఆటోడ్రైవర్ శామకూరి నారాయణ, రేపోణి మాజీ సర్పంచ్ గుండగాని లింగయ్య, రేపోణి గ్రామ సర్పంచ్ రాగి రామ్మూర్తిలు సంచరిస్తుండగా అరెస్టు చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. కాగా, హత్యకు ఉపయోగించిన తుపాకిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మ్యాగ్జిన్ మాత్రం పరారీలో ఉన్న నిందితుడి వద్ద ఉందన్నారు. అలాగే ఆరు ఖాళీ లెటర్ ప్యాడ్స్, రూ.10వేల నగదు, హత్యకు వినియోగించిన ఆటోను సీజ్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అయితే యాకయ్యది అనుమానాస్పద మృతిగా భావించగా, పోస్టుమార్టంలో తలల్లో బుల్లెట్ లభించడం, జేబులో సీపీఐ(ఎంఎల్) సూర్యాపేట జిల్లా నల్గొండ కార్యదర్శి జగదీష్ పేరిట లెటర్ ప్యాడ్ లభ్యం కావడంతో హత్య కేసుగా నమోదు చేసి మిస్టరీని చేధించామని తెలిపారు.

పరారీలో ఐదుగురు నిందితులు..

యాకయ్యపై కాల్పులు జరిపిన ప్రధాన నిందితుడు రావుల శ్రీను అలియాస్ జగదీశ్, సూర్యాపేట జిల్లా మద్దిరాలకు చెందిన కుంచం లింగయ్య, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బత్తుల ప్రదీప్, పాల్వంచకు చెందిన రామకృష్ణ, రాజమండ్రికి చెందిన సాంసన్ జయరాజ్ అలియాస్ చంటి పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. వీరందరని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. కాగా, తొర్రూరు డీఎస్పీ రాజారత్నం ఆధ్వర్యంలో సీఐ వి.చేరాలు, ఎస్సైలు పవన్, వెంకటేశ్వర్లు, రమణమూర్తి, నగేష్, రాజ్‌కుమార్, స్పెషల్ బ్రాంచి సీఐ శ్రీనివాసరాజుతో పాటు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. వారందరికి రివార్డులు అందించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

'శివాలయం జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేయాలి'

దామెర : మండల కేంద్రంలోని శివాలయం జీర్ణోద్ధరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా రమణారెడ్డి కాంట్రాక్టర్‌ను సూచించారు. శివాలయం ప్రాంగణంలోని పలు అభివృద్ధి నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఇందులో శివాలయం జీర్ణోద్ధరణ నిర్మాణం స్థపతి ఏకాంబ్రంను నిర్మాణం పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 15రోజుల్లో శివాలయం వాస్తుకు అనుగుణంగా నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ సెక్రెటరి పోల్సాని అనిల్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

'బహిరంగంగా పొగతాగితే శిక్ష తప్పదు'

పరకాల : బహిరంగంగా పొగ తాగితే శిక్ష తప్పదని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గంలో పొగత్రాగుతూ ఇతరులకు భంగం కలిగించిన 25మందికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగద్వారా మానవ శరీర అవయవాలు పూర్తిగా దెబ్బతింటూ మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సిగరెట్లను మానేందుకు అందరు కృషి చేయాలని అన్నారు.

హ్యాండ్‌బోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

గీసుగొండ : గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ గొర్రెకుంటలో మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసిన హ్యాండ్‌బోర్‌ను కార్పొరేటర్ బాలయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పాలకుర్తి వేణుగౌడ్, సంపత్‌గౌడ్, నాయకులు క్లైమెంట్, నమిండ్ల బాబు, నవీన్, రవీందర్, లక్ష్మి, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి

పరకాలలో అఖిల పక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న అఖిలపక్షం, మైనార్టీలు

పరకాల : మండల కేంద్రంలో కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని అఖిల పక్షం, మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పరకాలలో కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో శుక్రవారం అఖిల పక్షం, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్వార్థ పూర్తి రాజకీయ అవకాశం కోసం పరకాల ప్రాంత ప్రజలను విచ్ఛిన్నం చేసి.. మరోసారి అంధకారంలోకి నెట్టేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత తాలూకా కేంద్రంగా ఉన్నప్పుడు అలనాడు చరిత్రను సృష్టించిన పరకాల నాయకుల స్వార్థరాజకీయంతో కాలక్రమేనా ఏటా ఏదోరకంగా అభివృద్ధిని కోల్పోతూ చివరకు నియోజకవర్గ పేరుకూడా లేకుండా చేసేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పాత మండలాలను కలుపుకొని రెవెన్యూ డివిజన్‌లేదా రూరల్ జిల్లా కేంద్రాన్ని పరకాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, అఖిలపక్ష నాయకులు ఎండీ అస్గర్‌అలీ, జలాలుద్దీన్, అంకూస్, ఎండీ అక్బర్, అన్వర్, సలీం, అలీ, సాదిక్, నసీరోద్దీన్, బియాబాయి, కొల్గూరి రాజేశర్‌రావు, పిట్ట వీరస్వామి, మడికొండ సంపత్, గల్కొండ సదానందం, నలుబాల కిష్టయ్య, నక్క చిరంజీవి, బొచ్చు కృష్ణారావు, కానుగుల గోపీనాథ్, ఆర్‌పీ జయంత్‌లాల్, భాస్కర్, ప్రభాకర్, దుప్పటి సాంబశివుడు, ఒంటేరు రాజమౌళి, మేరుగు శ్రీనివాస్, చాడ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచార చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు సర్కారు కుట్ర

- సమాచార హక్కుచట్టం రక్షణ వేదిక ఉమ్మడి జిల్లా కోకన్వీనర్ సతీష్‌రెడ్డి

పరకాల : సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు తెలుగు రాష్ట్రాలు కుట్ర చేస్తున్నాయని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక ఉమ్మడి జిల్లా కోకన్వీనర్ కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మమతానగర్‌లో సహచట్టం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, జవాబు దారీతనం, అవినీతి నిర్మూలన ప్రజల చేతిలో వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ప్రతీ ఒక్కరు సహచట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి యువతకు ప్రత్యేక శిక్షణను అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల విష్ణుమూర్తి, పసుల కర్ణాకర్, ఆంజనేయులు, మంత్రి శ్యామ్, రమణ, మధు, రవీందర్ పాల్గొన్నారు.

చెరువులకు పూర్వవైభవం తీసుకువస్తాం : చల్లా



అక్కంపేటలో గొర్రెలను పంపిణీ చేస్తున్న చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : చెరువుల్లో పూడిక తీసి.. వాటికి పూర్వవైభవం తీసుకువస్తామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. కటాక్షపూర్‌లోని పెద్దచెరువు మరమ్మతులకు రూ.కోటి74లక్షలు నిధులు మంజూరు చేయగా.. శుక్రవారం ఆయన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ చెరువును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడంతో మేడారం జాతర వెళ్లి, వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, ఎంపీపీ గోపు మల్లికార్జున్, జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎక్కతాల్ల రవీందర్, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కానుగంటి సంపత్‌కుమార్, కాంతాల కేశవరెడ్డి, సర్పంచ్ రజిత పాల్గొన్నారు.

అక్కంపేటలో..

కుల వృత్తులను రక్షించుకొనేందుకు రూ.కోట్లు ఖర్చుచేసి యాదవులకు గొర్రెలను అందిస్తుందని ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. అక్కంపేటలో తెలంగాణ రవియాదవ్ అధ్యక్షతన జరిగిన సభలో పరకాల 86మందికి 21చొప్పున గొర్రెలను పంపిణీ చేశారు. సర్పంచ్ కూస కుమారస్వామి, మండల పార్టీ అధికార ప్రతినిధి మునుకుంట్ల సతీష్, జిల్లా నాయకులు రాయరాకుల రవీందర్, లకిడె మల్లాజీ, చెంచు ప్రభాకర్, హుస్సేన్ పాల్గొన్నారు.

నాగారం, లక్ష్మీపురంలో..

పరకాల రూరల్ : నాగారం, లక్ష్మీపురం గ్రామాల్లో గొల్లకురుమలకు గొర్రెల యూనిట్లను ఎమ్మెల్యే ధర్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అలాగే, నార్లాపూర్, వరికోల్‌లో శ్మశాన వాటికల నిర్మాణాల కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈజీఎస్ ద్వారా రూ.20.66లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, ఎంపీపీ నేతాని సులోచన, సర్పంచ్‌లు పిల్లల తిరుపతి, చందా లత కుమారస్వామి, నాయకులు గ్రంథాలయ చైర్మన్ బొచ్చు వినయ్, మండల అధ్యక్షుడు బీముడి నాగిరెడ్డి పాల్గొన్నారు.

కౌకొండలో..

దామెర : గ్రామాలు అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. కౌకొండలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.10.35లక్షలతో శ్మశానవాటిక నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఎంపీపీ నేతాని సులోచన, జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొచ్చు వినయ్, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మొక్కను నాటి నీరుపోస్తున్న ఇస్మాయిల్

మొక్కలను రక్షిస్తేనే భావితరాలకు మనుగడ

ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్

గీసుగొండ : హరితహారంలో ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటి.. రక్షిస్తేనే భావితరాలకు మనుగడ ఉంటుందని ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్ అన్నారు. హరితహారంలో భాగంగా మండలంలోని మరియపురం సెయింట్‌జాన్ పాఠశాలలో ఆయన పాల్గొని శుక్రవారం మొక్కలు నాటి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం కొన్నిరోజులు మొక్కలను రక్షిస్తే.. అవి ఎల్లకాలం మనకు రక్షణ ఇస్తాయని చెట్ల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మామునూరు డీసీపీ శోభన్‌కుమార్, నిర్మల బ్లైండింగ్ వర్క్స్ అధినేత అల్లం బాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రగుసాల విజయనర్సింగరావు, ఎస్ఐ నవీన్, ప్రిన్సిపాల్, భాగ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు'

పరకాల రూరల్ : తన సొంత లాభాపేక్ష కోసం చెరువులను మట్టిని అక్రమంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తరలిస్తూ అనుమతులు ఉన్నాయని, తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడారు. నాగారంలోని గుడికుంట చెరువులో 5రోజులుగా అక్రమంగా తరలిస్తున్నారని, తన దృష్టికి రావడంతో గ్రామానికి వెళ్లి పరిశీలించానన్నారు. ఎమ్మెల్యే తన అనుచర బలగంతో బెదిరింపులకు పాల్పడ్డాడన్నారు. నాగారం గ్రామప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేయడంతో ఐబీఎస్‌ఈ పర్మిషన్ ఇచ్చారని వాట్సాప్‌లో చూపించి ప్రజలను మోసం చేశారని అన్నారు. పరకాల పీఏసీఎస్ చైర్మన్ కట్కూరి దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పరకాల మండల అధ్యక్షులు నలుబోల కృష్ణయ్య, నాయకులు రఘుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్, ఈర్ల చిన్ని పాల్గొన్నారు.

ఇంటికో మొక్క పంపిణీ

పరకాల : పట్టణానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ నియోజకవర్గంలోని ప్రధా ఇంటికి ఒక్క మొక్క కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలను అందిస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని నగరవీధిలో 400మొక్కలను తన వాహనంలో తీసుకెళ్లి ఇంటింటికి అందించారు. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి తాను అందించే మొక్క ఉండాలని ఆయన పేర్కొన్నారు.

వంచనగిరిలో శ్మశాన వాటికకు శంకుస్థాపన

గీసుగొండ : మండలంలోని వంచనగిరి గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.10.30లక్షలతో నిర్మించే శ్మశాన వాటిక నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ కొమ్ముల వజ్ర శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొమ్మగాని అంబిక శ్రీనివాస్, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'చెల్లెకు అన్నరక్ష.. అన్నకు హెల్మెట్ రక్ష'

పరకాల : చెల్లెకు అన్నరక్ష.. అన్నకు హెల్మెట్ రక్ష పరకాల ఏసీపీ సుధీంద్ర అన్నారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ (టీజేఎస్ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక ఏసీపీ కార్యాలయంలో శుక్రవారం చెల్లెకు అన్నరక్ష అన్నకు హెల్మెట్ రక్ష అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు హెల్మెట్ లేకుండా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని రక్షాబంధన్ సందర్భంగా ఆడపడుచులు తమ సోదరులకు రాఖీతోపాటు హెల్మెట్ అందించాలన్నారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని దీనిని ప్రతీ ఒక్కరు గమనించాలని పేర్కొన్నారు. అమ్మ అశోక్, సతీష్‌గౌడ్, రాకేష్, సంతోష్, వెంకటేష్, గణేష్, అజయ్, భిక్షపతి, నరేష్, రోహిత్, నాగరాజు పాల్గొన్నారు.

'మద్యం సేవించి వాహనాలను నడుపవద్దు'

సంగెం : మద్యం సేవించి వహనాలు నడిపిన డ్రైవర్లపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దీపక్ హెచ్చరించారు. గవిచర్లలో డ్రంకెన్ డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగడంతో ఆరోగ్యాలు పాడైపోవడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. గవిచర్లలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.



పీహెచ్‌సీలు కొత్త సమస్యలు పాత

- జిల్లాలో 3 పీహెచ్‌సీల్లో సమస్యల పాగా
- 10 పోస్టులు మంజూరైనా జరగని నియామకం
- జీవో నెంబర్ 70ను అమలుచేయని సర్కారు
- పోస్టుల భర్తీపై ఆర్థికశాఖ మీనమేషాలు

హన్మకొండ అర్బన్

జిల్లాలోని కొండపర్తి, సిద్ధాపూర్, పైడిపల్లిలకు కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరైనప్పటికీ సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రాలు ఆశించిన లక్ష్యాన్ని ఛేదించలేక కునారిల్లుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం కొత్త పీహెచ్‌సీల నిర్వహణా లోపాలను వైద్య,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వాకాటి కరుణ ప్రస్తుతం రాష్ట్ర కుటుంబ, సంక్షేమశాఖ కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. నూతన పీహెచ్‌సీలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కమిషనర్ కరుణ దృష్టికి తీసుకెళ్లి, వాటి అభ్యున్నతికి చొరవ చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది.

శాశ్వత ప్రాతిపదికన భర్తీకి ఆదేశాలు..

ఇప్పటికే జిల్లాలోని 11 పీహెచ్‌సీలతో పాటు కొత్తగా ఏర్పడిన కొండపర్తి, సిద్ధాపూర్, పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు భవనాల నిర్మాణం పూర్తయింది. ఒక్కో కొత్త పీహెచ్‌సీకి 10 మంది సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 70ని గత మే 3న విడుదలచేసింది. అయినా పోస్టుల భర్తీలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. కొత్త పీహెచ్‌సీలకు శాశ్వత ప్రాతిపదికన పోస్టులు కేటాయించి, భర్తీ చేపట్టాలని జీవో నంబర్ 70లో పేర్కొన్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. కొత్త పీహెచ్‌సీలకు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ నియామకాలు చేపట్టకూడదని సూచిస్తూనే, నూతన పీహెచ్‌సీలకు ఒక్కోదానికి 10 పోస్టులను మంజూరు చేశారు. ఈవిషయం తెలిసినా ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది.

జీవో 70 ఏం చెప్పిందంటే..

"రాష్ట్రంలో ఏర్పడిన ఒక్కో కొత్త పీహెచ్‌సీకి 10 మంది వైద్య సిబ్బందిని కేటాయించాలి. శాశ్వత ప్రాతిపదికన పోస్టుల భర్తీ చేపట్టాలి."

కమిషనర్ కరుణ దృష్టికి..

కొత్త పీహెచ్‌సీలకు మందుల బడ్జెట్ కేటాయింపులు ఇంకా ప్రారంభం కాలేదు. కొత్త పోస్టుల భర్తీ ప్రక్రియ ఎవరు చేపట్టాలనే దానిపై పై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించలేదు. దీంతో నియామక ప్రక్రియలో తాత్సారం జరుగుతున్నట్లు సమాచారం. జిల్లాపై పూర్తి అవగాహన ఉన్న రాష్ట్ర కుటుంబ, సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ దృష్టికి ఎమ్మెల్యే రమేష్ కొత్త పీహెచ్‌సీల సమస్యను ఇటీవల తీసుకెళ్లారు. అదేవిధంగా ఐనవోలు ఎహెచ్‌సీలని 24 గంటల ఆస్పత్రిగా ఉన్నతీకరించాల ని విజ్ఞప్తి చేశారు.

ఆర్థికశాఖ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాం



అర్బన్ జిల్లాలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు త్వరలోనే భర్తీకానున్నాయి. కొత్త పీహెచ్‌సీలకు కూడా డాక్టర్లు రాబోతున్నారు. ఇన్ సర్వీస్‌లో పీజీ పూర్తి చేసిన వైద్యులు త్వరలో పోస్టింగ్‌లు పొంది జిల్లాకు రానున్నారు. కొత్త పీహెచ్‌సీల పోస్టులు ఆర్థిక శాఖ అనుమతి లభించగానే భర్తీ అవుతాయి.

- హరీష్‌రాజ్, డీఎంహెచ్‌వో డాక్టర్

నిధులు సరే.. పోస్టుల భర్తీ ఎప్పుడు?



ఐనవోలు

ఐనవోలు మండలం(ప్రస్తుతం) కొండపర్తిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాన్ని సుమారు రూ.40 లక్షలతో నిర్మించారు. అదే విధంగా పైడిపల్లి, సిద్ధాపూర్ పీహెచ్‌సీలను నిర్మించారు. ఇలా వరంగల్ ఉమ్మడి జిల్లాలో 18, రాష్ట్ర వ్యాప్తంగా 54 పీహెచ్‌సీల నిర్మాణాలు జరిగాయి కానీ వాటికి పోస్టులను మంజూరు కాలేదు. మౌలిక వసతుల కల్పనకు నిధులు విడుదల చేసింది. ఒకొక్క పీహెచ్‌సీకి 2 డాక్టర్ పోస్టులు(మెడికల్ ఆఫీసర్లు), 2 స్టాఫ్ నర్సులు, 1 సీహెచ్‌వో, 1 ఎంపీహెచ్‌ఈవో/సీహెచ్‌ఎన్, 1 ఫార్మసిస్ట్, 1 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు కేటాయించారు.

దీనిపై ప్రభుత్వం జీవోను విడుదల చేసినా పోస్టుల భర్తీ ప్రక్రియ కార్యరూపం దాల్చడం లేదు. మరోవైపు కొత్త పీహెచ్‌సీల మందుల బడ్జెట్‌ను సైతం ఇతర పీహెచ్‌సీలకు మళ్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.




త్వరలోనే నియామకాల ప్రక్రియ

నా నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన 3 పీహెచ్‌సీలలో వైద్యుల నియామకంపై అసెంబ్లీలో ప్రస్తావించాను. ఈ విషయాన్ని రెండు రోజుల క్రితమే ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వాకాటి కరుణ దృష్టికి తీసుకెళ్లాను. సాధ్యమైనంత త్వరగా పోస్టులను భర్తీ చేయాలని కోరాను. ఆసుపత్రులకు కావాల్సిన మెటీరియల్ సిద్ధంగా ఉంది. త్వరలోనే నియామకాలు పూర్తవుతాయని ఆశిస్తున్నాను.

- అరూరి రమేష్, ఎమ్మెల్యే వర్ధన్నపేట

- ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు బ్రేక్ • స్టేటస్ కో ఇచ్చిన ఉమ్మడి హైకోర్టు
- జిల్లాలో ఉపాధ్యాయుల నిర్వేదం • ఈ ఏడాది పదోన్నతులు ప్రశ్నార్థకమే...?

పంతుళ్ల పదోన్నతుల ఆశలపై నీళ్లు..



వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్

దీర్ఘకాలికంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న పంతుళ్ల ఆశలపై మళ్లీ నీళ్లు చల్లినట్లయింది. పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒకే సర్వీస్ నిబంధనల కింద పదోన్నతులు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నంపై రాష్ట్ర ఉమ్మడి హైకోర్టు జూలై 31న స్టే ఇచ్చింది. సవరించిన రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా యధాతథస్థితి (స్టేటస్‌కో) కొనసాగించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఆగస్టు చివరి వారంలో గాని, దసరా ముందు గాని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభం అవుతుందనే సంబరం సన్నగిల్లింది. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వేదంలో పడ్డారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై రాష్ట్రపతి ఆమోదముద్రతో సంతోషంగా ఉన్న ఉపాధ్యాయుల్లో హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కోతో అయోమయ పరిస్థితి నెలకొంది. వివరాలివీ..

జాప్యమే కారణమా ?

ఏకీకృత సర్వీస్ రూల్స్ రాష్ట్రపతి ఆమోదముద్ర జూన్ 22న పడింది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై విధివిధానాలు రూపొందించడంలో జాప్యం చేయడం వల్లనే ఈ రోజు హైకోర్టు స్టేటస్ ఇచ్చిందని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే విధివిధానాలు రూపొందించి ఉపాధ్యాయులకు పదోన్నతులు తద్వార బదిలీలు చేపడితే పరిస్థితి ఇలా ఉండేది కాదని ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధచూపి కోర్టులో బలమైన వాదనలు వినిపించి స్టేటస్ కోను ఎత్తివేయించి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో...

మొత్తం 13వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో 2వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉండగా 11 వేల మంది పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఉన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్ ఉత్తర్వులు అమలు అయితే వీరిలో 10 నుంచి 20 శాతం మంది పదోన్నతులు పొందే అవకాశం ఉంది. కానీ హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేసినందుకు వీరి ఆశలకు గండి పడింది.

ఈ ఏడాది పదోన్నతులు ప్రశ్నార్థకమే ?

హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వడంతో ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు మరోసారి బ్రేక్ పడింది. దీంతో ఉమ్మడి సీనియారిటీ జాబితా ఆధారంగా పదోన్నతులు పొందుదామని ఆశపడ్డ ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యింది. 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రేపోమాపో విద్యాశాఖ సర్వీసు నిబంధనల ఉత్తర్వులు జారీచేస్తుందని, దసరాలోపు పదోన్నతులు వస్తాయని ఎదురుచూస్తున్న తరుణంలో హైకోర్టు ఆదేశంతో సర్వీస్ రూల్స్ జీవో జారీకి బ్రేక్ పడింది. కేసు విచారణ పూర్తయ్యేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంతో ఈ విద్యా సంవత్సరంలో పదోన్నతుల ప్రక్రియ జరిగేలా కనిపించడం లేదు.

స్టేటస్ కో ఎందుకు ?

ఏకీకృత సర్వీస్ నిబంధనల కోసం రాష్ట్రపతి ఆమోదముద్ర వేసి జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(డి)కి విరుద్ధంగా రాష్ట్రపతి ఏకీకృత సర్వీస్ రూల్స్ ఆమోదించారని దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. దీంతో ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని అప్పటి వరకు యథాతథ స్థితి కొనసాగించాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు హైకోర్టు ఇచ్చిన స్టేటస్‌కోపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కోర్టు స్టేటస్‌కోను ఈ నెలాఖరు వరకు ఎత్తివేస్తుంది. ప్రభుత్వం సెప్టెంబర్‌లో విధివిధానాలు రూపొందించి దసరా ముందు పదోన్నతులు, బదిలీలు చేపడుతుంది. ఈ మేరకు మరో అడ్వకేట్ జనరల్ ప్రకాశ్‌రెడ్డితో హైకోర్టులో వాదన వినిపించాల్సిందిగా పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం.ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటాం.

- పింగిళి రాంరెడ్డి, అధ్యక్షుడు, పీఆర్‌టీయూ వరంగల్ అర్బన్ జిల్లా

ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి



ఏకీకృత సర్వీస్ రూల్స్ విధివిధానాలు రూపొందించి అమలు పరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి. అదే విధంగా స్టేటస్‌కోను ఎత్తివేయించేందుకు ప్రభుత్వం కృషిచేయాల్సి ఉంది. అలాగే ఉపాధ్యాయ సంఘాలు సంఘటితంగా కోర్టులో న్యాయపోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే సమస్య కోర్టు వరకు వెళ్లింది కాబట్టి ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది.

- తాటిపెల్లి లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డీటీఎఫ్

రాష్ట్రపతి ఉత్తర్వులు, అభ్యంతరాలు



రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(డి)కి విరుద్ధంగా ఏకీకృత సర్వీస్ రూల్స్ ఆమోదించారని, చట్టసభల్లో 2/3 మెజారిటీ లేక పోవడం కారణంగా చూపుతూ కోర్టులో ప్రభుత్వ ఉపాధ్యాయులు పిటిషన్ వేయడంతో వాదన అనంతరం కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులను జారీచేసింది.

స్టేటస్‌కో తాత్కాలికమే...



ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై హైకోర్టు ఇచ్చిన స్టేటస్‌కో తాత్కాలిమే. దీనిపై ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయితే ప్రభుత్వం చొరవచూపి సత్వరమే పూర్తి వివరాలతో కోర్టులో వాదనలు వినిపించి స్టేటస్‌కోను ఎత్తివేయించాలి. ఆ తర్వాత వెనువెంటనే వేగంగా విధివిధానాలు రూపొందించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి.

- బద్దం వెంకటరెడ్డి, అధ్యక్షుడు, టీఎస్‌యూటీఎఫ్, వరంగల్ అర్బన్ జిల్లా



హద్దులు నిర్ణయించని లక్ష్మీపురం లోని ఊర చెరువు

చెరవులు

నేటికీ సరిహద్దులు, దిమ్మెలు కరువు

- అన్యాక్రాంతమవుతున్న చెరువులు • పట్టించుకోని అధికారులు

పరకాల రూరల్ (వరంగల్ రూరల్ జిల్లా)

చెరువులు, కుంటల అక్రమాల పరంపర కొనసాగుతూనే ఉంది. వరంగల్ రూరల్ జిల్లావ్యాప్తంగా చెరువుల పూడికతీత కోసం ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని అమలులోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ఎక్కడ కూడా అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోయారు. రెవెన్యూ యంత్రాంగం, నీటి పారుదల శాఖ గానీ, అడ్డుకట్ట వేయకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా చెరువులు, కుంటల్లో శిఖం భూములు అన్యాక్రాంతమవుతున్నాయి.

ఈ విషయంపై పలుమార్లు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆరోపిస్తున్నారు.

రైతుల భాగస్వామ్యమేది..

మిషన్ కాకతీయలో రైతులకు భాగస్వామ్యం కల్పిస్తే మరింత మంచి ఫలితాలు వస్తాయని ప్రభుత్వం భావించింది. జిల్లాలోని ఒక్కో చెరువు కింద సాగు చేసే ఆయకట్టు అన్నదాతలతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం వారి సలహాలు, సూచనలు పాటించాలని కోరింది. ఏమైనా మార్పులు, చేర్పులు చెబితే పాటించాలని గుత్తేదారులకు నిబంధన ఉంది. కానీ, ఎక్కడ కూడా కమిటీలు వేసిన దాఖలాలు లేవు. దీనిపై అధికారులను అడిగితే పని ఒత్తిడి ఎక్కువ ఉందని, కర్షకులతో కమిటీలు వేసే సమయం ఎక్కడ ఉందని పెదవి విరుస్తున్నారు.

కనిపించని బోర్డులు..

పనులు చేపట్టే ప్రతి చెరువు వద్ద సమగ్ర వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి. మొదట్లో చేపట్టిన కొన్ని చెరువులకు తప్ప ప్రస్తుతం ఎక్కడ పెట్టడం లేదు. ఫలితంగా ప్రజలకు అది ఏదశలో ఉన్న చెరువో తెలియడం లేదు. ఎన్ని నిధులు మంజూరయ్యాయో తెలిస్తే అవినీతిని, నాణ్యత ప్రమాణాలను గుర్తించడానికి వీలుంటుంది. జిల్లాలో ఎక్కడా అలాంటి బోర్డులు ఏర్పాటు చేయలేదు. సంబంధిత అధికారులు సైతం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు.

ఇవీ నిబంధనలు..

మిషన్ కాకతీయలో భాగంగా రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ సంయుక్తంగామొదట చెరువుల సర్వే పనులను చేపట్టాలి. ఈసర్వే సమయంలో చెరువులకు ఫుల్ లెవల్ ట్యాంక్(ఎఫ్‌టిఎల్) కొలతలు నిర్ణయించి, సరిహద్దు దిమ్మెలు ఏర్పాటు చేసి చెరువులకు రక్షణ కల్పించాలి. ఆ తర్వాతే పనులు చేపట్టాలి. కాగా సర్వేకు రెవెన్యూ శాఖ సిబ్బంది, నీటి పారుదల శాఖ సిబ్బంది కలిసి వెళ్లిన దాఖలు జిల్లాలో ఎక్కడా లేవు. ఇదిలాఉంటే కొన్ని చెరవులు పనులు పూర్తైనా, మరికొన్ని చెరువులు పనులు కొనసాగుతున్న నేటి వరకు కూడా ఏ ఒక్క చెరువు కూడా హద్దులు నిర్మించలేదు. దీంతో చెరువులన్నీ ఆక్రమణలకు గురవుతున్నాయి.

పట్టించుకోని అధికారులు..

మిషన్ కాకతీయ మూడో దశ కింద ఉమ్మడి ఐదు జిల్లాలో 757 చెరువుల పునరుద్ధరణ పనులకు ఇప్పటి వరకు 489 పునరుద్ధరణ పనులే మొదలయ్యాయి. మిగతావన్ని టెండర్ ప్రక్రియలో ఉన్నాయని చెబుతున్నా అసలు కారణం వేరే ఉంది. ఎమ్మెల్యేలే స్వయంగా ప్రారంభిస్తామని చెబుతున్నారు. వారికి తీరిక లేనందునే పనులకు మోక్షం కలుగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

జిల్లాలో చెరువుల ఆక్రమణ ఇలా..

వరంగల్ రూరల్ జిల్లా వ్యాప్తంగా వేలాది చెరువులు ఉన్న ఏ ఒక్క చెరువుకు కూడా హద్దులు నర్ణయించకుండా అధికారులు జిల్లా వ్యాప్తంగా ఆక్రమణకు గురైన చెరువుల వివరాలు మండలాల వారీగా ఇలా..

- **రాయపర్తి:** బండుపల్లికుంట, బూర్గుపల్లిలోని ఎర్రకుంట, గన్నారంలోని గుర్రంమడుగు, కేశపురంలోని తీగలచెరువు, కొండూరులోని కొమటికుంట, కొత్తూరులోని బంజారకుంట, మొరిపాలలోని లింగాలకుంట, రాయపర్తిలోని దొరచెరువు, తిమ్మరాయపల్లిలోని మంగళి పాపయ్యకుంట.
- **వర్ధన్నపేట :** చెన్నారం గ్రామంలోని ఊరచెరువు, దమ్మన్నపేటలోని పెద్దచెరువు, ఎల్లండలోని ఆంధ్రవారికుంట, కొత్తపల్లిలోని గంగాదేవికుంట, నల్లబెల్లిలోని పెద్దచెరువు, ఉప్పరపల్లిలోని ముగ్ధం చెరువు, వర్ధన్నపేటలోని ఏదులకుంట.
- **సంగెం:** చింతలపల్లి గ్రామంలోని తాళ్లచెరువు, ఎల్గుర్ రంగంపేటలోని పెద్ద చెరువు, గవిచెర్లలోని వెంగల్‌కుంట, సంగెంలోని ఆరెళ్ల కుంట, పర్వతగిరి మండలంలోని సోమవారం గ్రామంలోని మాలకుంట, వడ్లకొండలోని కొమటికుంట, ఏనుగల్‌లోని బోగినికుంట, చింతనెక్కొండలోని అర్ధసముద్రం కుంట.
- **గీసుగొండ :** ధర్మారంలోని తాళ్లచెరువు.
- **ఆత్మకూరు :** కొత్తగుట్టలోని ఊరచెరువు, పెద్దాపూర్‌లోని రామప్పచెరువు, అగ్రంపాడ్‌లోని శంభునిచెరువు
- **శాయంపేట :** మైలారం పెద్దచెరువు, పత్తిపాకలోని మొగుళ్లచెరువు, శాయంపేటలోని తాళ్లకుంట.
- **దుగ్గొండి :** లక్ష్మీంపురంలోని ఊరచెరువు, ముస్తాలపల్లిలోని ఈదులచెరువు, తిమ్మంపేటలోని దామెరచెరువు.
- **పరకాల :** దామరచెరువు, లక్ష్మీంపురంలోని కొత్తచెరువు, నాగారంలోని గుడికుంట.

ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుల రక్షణ చేపట్టాలనిరైతులు కోరుతున్నారు.

సర్వే చేసి దిమ్మెలు నాటాలి..



చెరువుల్లో చాలా చోట్ల భూములు అక్రమణకు గురువుతున్నాయి. దీని ద్వారా నీటి సామర్థ్యం పడిపోతోంది. అధికారులు సర్వే చేసి రికార్డుల పరంగా చెరువు భూములకు దిమ్మెలు ఏర్పాటు చేస్తే రైతులకు లాభం చేకూరుతుంది.

- దండ్రె శ్రీనివాస్, రైతు, లక్ష్మీపురం

అక్రమణకు గురి కాకుండా చూడాలి...



చాలా చోట్ల మిషన్ కాకతీయ చెరువులు అక్రమణకు గురువుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో చెరువులకు పూర్వ వైభవం తీసుకొస్తానన్న ప్రభుత్వ నిర్ణయం నీరు గారిపోతోంది. చెరువు పనులు ప్రారంభానికి ముందే హద్దులు నాటాల్సింది పోయి నేటి వరకు కూడా హద్దులు నిర్ణయించలేదు. ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపానపోలేదు. అధికారులు చెరువుల వద్దకు వచ్చి తనిఖీ చేసిన సందర్భంగా ఒక్కటి కూడా లేదు. ఉన్నతాధికారులు స్పందించి చెరువులు అక్రమణకు గురి కాకుండా చూడాలి.

-దేవేందర్, రైతు, నడికూడ

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
   ఎ) EHWYST బి) WEYHTS
   సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
   ఎ) LHLEQK బి) LQLKHE
   సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
   ఎ) GZOGMV బి) GMVOZG
   సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
   ఎ) IPPQT బి) IPTQP
   సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
   ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
   ఎ) CHUSPNL బి) HNCPLHU
   సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


7. NOSE కు సరైన కోడ్?
   ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
   ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
   ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
   ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు
11. 6, 7, 16, 51, ---------
   ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
   ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
   ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
   ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
   ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
   ఎ) abbcdd బి) adbcbd
   సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
   ఎ) cbaab బి) aabbc
   సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
   ఎ) bcdbcc బి) bbcccd
   సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
   అన్ని రాష్ట్రాలు దేశాలు
   సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
   2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
   3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
   4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
   ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
   సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
   కొన్ని నిమిషాలు గంటలు
   సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
   2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
   3. కొన్ని గంటలు నిమిషాలు
   4. అన్ని సెకన్లు గంటలు
   ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
   సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



   ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



   ఎ) 8 బి) 9 సి) 10 డి) 11


23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి

23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
   ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
   సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) A మామగారు C బి) D భర్త C
   సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) A కోడలు C బి) C భార్య B
   సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
   సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
   ఎ) D కోడలు B బి) C అత్తగారు A
   సి) C తండ్రి D డి) D తండ్రి C
31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
   ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
   1. Honey 2. Heart 3. Home
   4. Health 5. Help
   ఎ) Help బి) Home
   సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
   ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
   ఎ) JaNuaRy బి)JANuary
   సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
   ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
   ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



   ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
   ఎ) నవంబరు బి) అక్టోబరు
   సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ
2) సి	8) సి	14) బి
3) బి	9) ఎ	15) సి
4) సి	10) బి	16) బి
5) ఎ	11) ఎ	17) ఎ
6) సి	12) బి	18) సి

19) ఎ	27) సి	35) బి
20) సి	28) ఎ	36) సి
21) బి	29) సి	37) బి
22) బి	30) ఎ	38) డి
23) డి	31) బి	39) సి
24) సి	32) బి	40) ఎ
25) బి	33) సి	41) బి
26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : **57**
